# తుదిపలుకు

పాఠక మహాశయులకు,

సంఘమిత్రలోని వివిధ శీర్షికల గురించి పాఠకుల అభిప్రాయములకు ధన్యవాదములు. ముఖ్యముగా ముఖచిత్రము మీకందరికీ నచ్చినందుకు ఆనందిస్తున్నాము. మన మధ్యలోనే ఉన్న స్ఫూర్తిదాయకమైన వ్యక్తులగురించి సంఘమిత్రలో ప్రచురించాలనే మాప్రయత్నము త్వరలోనే అమలుచేయబడుతుందని తెలియజేస్తున్నాము. ఇక మీ వంతుగా - మీ రచనలను మాకు పంపి, మీకున్న విజ్ఞానమును నలుగురితో పంచుకోడానికి సంఘమిత్ర 'వేదిక'ను ఉపయోగించుకోమని మనవి. దయచేసి మీరు పంపదలచుకొన్న విషయములను susri@sanghamitra.org కి E-mail ద్వారా పంపమని కోరుతున్నాము.

విజయదశమి సంచికలోని పద'చదరంగం', చెప్పుకోండి చూద్దాం!, సమస్యల'తోరణం', "Kids Crossword" లను సాధించడానికి ప్రయత్నం చేసిన వారందరికి మా అభినందనలు. ఈసారి సమాధానములు పంపినవారు ఎక్కువే అయినా, సరియైన సమాధానములు పంపినవారు ముప్పై శాతము మాత్రమే. పదచదరంగం సమాధానములు పంపిన వారిలో తప్పులు లేకుండా పంపినవారు ఎవరూ లేకపోవడము వలన బహుమతిని ఎవరికీ ప్రకటించలేదు. గమనించే ఉంటారు. ఈ సంచికలోని పద'చదరంగం', సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం! సమాధానములు మార్చి 15 వ తేదీ లోగా ఇ-మెయిల్ ద్వారాగాని, తపాలా (Postal) ఉత్తరము ద్వారా గాని క్రింది నీయబడిన E-mail లేదా Postal చిరునామాకు పంపగలరు. పద'చదరంగం' విజేత అయ్యేందుకు ప్రయత్నించండి మరి. విజయోస్తు!

**గమనిక**: సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ **మార్చి 15**.

సంపాదక బృందం.

మా చిరునామా:

Editor,
Sanghamitra,
12450 Lyric Ct.,
Saint Louis,
MO 63146.

Phone : (314) 878-9516

E-mail :

susri@sanghamitra.org
లేదా
ainapura@yahoo.com